# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 22 జనవరి 2024


## వాహనాల తనిఖీలలో

# రూ. 22 లక్షలు స్వాధీనం

బద్వేలు , జనవరి21(ప్రభాతవార్త )

పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో ఆదివారం అర్బన్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రేపిరాళ్ల గ్రామానికి చెందినసుబ్బరాయుడు వాహనంలో రూ8లక్షలు నగదు, తమిళనాడు రాష్టం తగ్గట్ గ్రామానికి చెందిన రాజముహి అనే వ్యక్తి వాహనంలో 14లక్షల నగదును గుర్తించి ఆ నగదుకు ఎలాంటి బిల్లులు గాని, పత్రాలుగాని లేకపోవడంతో పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. వరుసగా తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదివారం జరిగిన తనిఖీలలో ఈ నగదు బయటపడింది. సరైన పత్రాలు లేకుండా నగదు తరలింపు విషయంపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుండడంతో అనుకోకుండా ఆదివారం తనికీలలో పెద్ద ఎత్తు న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# నేడు కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం : జెసి

రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 22న సోమవారం ఉదయం 10 గంటల నుండి జగనన్న చెబుదాం - స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ మండల, డివిజన్లతో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కనుల పండగగా శ్రీరామ శోభాయాత్ర



కడప కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మితమవుతున్న భవ్య దివ్యమైన రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట నేడు జరుగుతున్న శుభవేళ కడప నగరంలో కనీవినీ ఎరుని రీతిలో శ్రీరామ మహా శోభాయాత్ర నిర్వహించారు. 500 సంవత్సరాల హిందువుల కల అయోధ్య శ్రీరామ మందిర నిర్మితై శ్రీరామ చంద్రుడు కొలువు తీరుతున్న శుభవేళ అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం కడపలో చిన్నచౌకు ఆంజనేయ స్వామి గుడి నుంచి హౌసింగ్ బోర్డు రామాలయం వరకు శోభా యాత్ర జరిగింది. 18 అడుగుల శ్రీరాముని నిలువెత్తు రూపంతో ఉన్న విగ్రహం ఊరేగింపుగా కడప నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగనుంది. కాషాయం రంగులో నగరం నిండిపోయింది. పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో వేలాది మందిగా రామనామ సంకీర్తన చేసుకుంటూ శోభాయమానంగా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో కనులపండువగా బాణాసంచా, చెక్కభజన, కోలాటం, కేరళ వాయిద్యాలతో దేవతా మూర్తుల వేసధారణలతో భజరంగి విన్యాసాలతో 18 అడుగుల శ్రీరామ విగ్రహ సారథ్యంలో తెనాలి బ్యాండ్ ఇంకా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలతో మహా శోభాయాత్ర జరిగింది.

# రాజంపేటలో అంతా రామమయం

## పార్టీలకతీతంగా శోభాయాత్రలో నేతలు





రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

నేడు అయోధ్యలో బాలరాముడు విగ్రహప్రతిష్ఠ నేపథ్యంలో రాజంపట పట్టణంలో శ్రీరామ భక్తులు ఆదివారం నిర్వహించిన శోభాయాత్ర శోభాయ మానంగా నిలిచింది. కాషాయ జెండాలతో రాజంపేట పురవీధులు జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగింది. పార్టీలకతీతంగా నేతలు కూడా మేము సైతం శ్రీరామ భక్తులమంటూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యువకులు శ్రీరాముని భజనలతో, డిజె సౌండ్లతో శోభాయాత్రకు మరింత ఊపు తెచ్చారు. ఆదివారం పాతబస్టాండులోని శ్రీవాసవిమాత వనం జమ్మిచెట్టు నుండి ప్రత్యేక రథంలో సప్త హశ్వాలతో సీతారామలక్ష్మణ విగ్రహాలతో ఊరేగింపు ప్రారంభమైంది. రామ భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో ముందుకు కదలగా మార్వాడి యువకులు వెనుక సాంప్రదాయ ఉత్తరాది స్టైల్లో భజనలు చేస్తూ కేరింతలు కొట్టారు. ప్రతి ఇంటా కర్పూర హారతులతో శ్రీరామ శోభాయాత్రకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. పాతబస్టాండు, నూనెవారిపల్లె రోడ్డు, ఆర్ఎస్ రోడ్డు మీదు గా ప్రధాన రహదారిలో శోభాయాత్ర సాగింది. శోభాయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజసభ్య సభ్యులు సుమేర్‌సింగ్ సోలంకి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిండిబోయిన క్రిష్ణయాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావుతో పాటు విశ్వహిందు పరిషత్ రాష్ట్ర నేత కాకర్ల రాముడు, తెలుగు భాష పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధే సత్యనారాయణగుప్తా, అయ్యప్పసేవాసంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాలప్రకాష్, సత్యనారాయణస్వామి, పబ్బిశెట్టి సుబ్రమణ్యం పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు శోభాయాత్రలో పాల్గొని శ్రీరామునికి పూజలు నిర్వహించారు. మహిళల కోలాటం అలరించింది. ఇస్కాన్ భక్తబృందం, శ్రీరామసేవాసమితి సభ్యులు, మానవతా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రతినిధి తుంగా గోపాల్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ సంస్థ ప్రతినిధులు, ఆనంద్ ఆర్ట్స్ శివాజిబృందం కర్రసాము, హరి నామ సంకీర్తనలు, గోవిందనామ స్మరణలు, భక్తిగీతాలతో శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.

## రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో...

# టిడిపి అభ్యర్థుల ఎంపికలో ప్రతిష్టంభన

- తల పట్టుకుంటున్న పార్టీ శ్రేణులు
- ప్రతిసారి చివరి వరకు ఉత్కంఠే?
- 5 నియోజకవర్గాల్లో టెన్షన్ టెన్షన్...

రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశంపార్టీలో అభ్యర్థుల ఎంపికలో ప్రతిష్టంభన నెలకొంది. పార్టీ అధిష్టానం అభ్యర్థుల ఎంపికపై చేస్తున్న కసరత్తులపై కొలిక్కి రాలేదు. వైకాపాలో ఇప్పటికే రాజంపేట, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాలపై స్పష్టత రాక తెలుగుదేశంపార్టీలో పీలేరు, పుంగనూరు అసెంబ్లి సెగ్మెంట్‌లో మాత్రమే అభ్యర్థులు ఎవరన్న విషయం స్పష్టత ఉంది. ఫలితంగా మిగతా 5 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాకపోవడంతో పార్టీ శ్రేణులు తల పట్టుకుంటున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు పోటీలు పడి ప్రచారం సాగిస్తుండగా మరికొన్ని నియోజకవర్గాల్లో టిక్కెట్ ఎవరికి వస్తుందో దిక్కుతోచని స్థితిలో కొంత స్తబ్దత నెలకొంది. పీలేరులో జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, పుంగనూరులో సల్లా బాబులు పార్టీ అభ్యర్థులుగా ఇప్పటికే ఖరారైపోయింది. రాజంపేటలో టిక్కెట్ కోసం ప్రస్తుత అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు, అన్నమయ్యజిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పోలి సుబ్బారెడ్డి, గంటా నరహరి, మేడా విజయశేఖర్‌రెడ్డిలు ప్రయత్నిస్తున్నారు. టిక్కెట్ ఆశిస్తున్న నేతలంతా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా ఎవరు బెటర్ అనే విషయమై పార్టీ అధిష్టానం పండు గ ముందు వరకు కూడా ఐవిఆర్ఎస్ పద్ధతిలోను, సర్వేబృందాలతోను నివేదికలు తెప్పించుకొంటోంది. సామాజిక సమీకరణల నేపథ్యంలో టిక్కెట్ ఎవరికి కేటాయించాలనే విషయంలో కూడా పార్టీలో పార్టీ అధిష్టానం గందరగోళంలో పడ్డట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెడ్డి, బలిజ సామాజిక అభ్యర్థులే టిక్కెట్ ఆశిస్తున్నారు. ఎవరికి టిక్కెట్ ఇస్తే పార్టీకి ఎక్కువ ప్రయోజనం ఉంటుందనే యోచనలో పార్టీ అధినేత చంద్రబాబు మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు రైల్వేకోడూరులో రిజర్వుడ్ నియోజకవర్గం కావడంతో అభ్యర్థి ఎంపికపై పార్టీ మీనమేషాలు లెక్కి స్తోంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి జనసేన అభ్యర్థి కూడా పోటీ చేసిన నేపథ్యంలో ఆ పార్టీతో పొత్తు ఉన్న నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో యోచిస్తోంది. పార్టీ ఇన్‌ఛార్జి విశ్వనాథ్‌నాయుడు గతంలో ఈ నియోజకవర్గం నుంచే ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడుతో పాటు తాజాగా పార్టీలో చేరిన ముక్కా రూపానందరెడ్డి చర్చించిన తర్వాతే అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతానికి అసెంబ్లి ఇన్‌ఛార్జి విశ్వనాథ్ నాయుడు మాత్రమే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇకపోతే రాయచోటిలో మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, ఇటీవలే పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి టిక్కెట్ కోసం ముమ్మ రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరో యువనేత సుగవాసి ప్రసాద్‌బాబు గతంలో టిక్కెట్ ఆశించినా ఆయన సోదరుడు సుగవాసి బాలసుబ్రమణ్యంను ఎంపి అభ్యర్థిగా ఖరారు చేస్తున్న నేపథ్యంలో ముగ్గురి మధ్య పోటీ తీవ్రంగా మారింది. రాంప్రసాద్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి పోటీలు పడి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏ చిన్న అవకాశాన్ని జాడవిడచకుండా దూసుకు పోతున్నారు. ద్వారకనాథ్‌రెడ్డి ఇటీవలే పార్టీలో చేరినా పాత పరిచయాలతో ఆయన కూడా ప్రచార పోరుకు తెరలేపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అసెంబ్లి ఇన్‌చార్జి శంకర్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎవి ప్రవీన్‌కుమార్‌రెడ్డి, ఇటీవలే పార్టీలో చేరిన జయచంద్రారెడ్డి టిక్కెట్ ఆశిస్తు న్నారు. ఎవి ప్రవీన్‌కుమార్‌రెడ్డి త్వరలోనే భారీఎత్తున ప్రచారానికి శ్రీకారం చుట్టేం దుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. జయచంద్రారెడ్డి ఇటీవలే పార్టీ అధినేత చంద్రబాబుతో కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. మరోవైపు మదనపల్లె నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు వైకాపా టిక్కెట్ ఇవ్వకుండా నిషార్ అహ్మద్‌ను అధికారికంగా అభ్యర్థిని ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపికపై ఆచితూచి అడుగేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు మదనపల్లె నియోజక వర్గంలో జనసేన పార్టీ నుంచి రామ్‌దాస్‌చౌదరి టిక్కెట్ ఆశిస్తున్నారు. అయితే పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే షానవాజ్, మరో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ టిక్కెట్ ఆశిస్తున్నా ఎవరికి స్పష్టత ఇవ్వలేదు. పొత్తులు ఖరారు అయితే తప్ప తెలుగుదేశంపార్టీలో అభ్యర్థుల ఎంపికకు స్పష్టత రాదని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికలో రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు జనసేనకు మదనపల్లె, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో వచ్చిన నేపథ్యంలో ఆ పార్టీ అధిష్టానం పొత్తులో భాగంగా ఈ 2 నియోజకవర్గాల్లో పోయే అవకాశాలు లేకపోలేదు. అయితే రైల్వేకోడూరులో జనసేనకు క్యాడర్ లేకపోవడం, టిక్కెట్ ఆశించే ఆశావహులు ముందుకు రాకపోవడంతో మదనపల్లె మాత్రమే పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అంతకంటే ఎక్కువగా ప్రస్తుతం రాజంపేట టిక్కెట్‌ను డిఆర్‌డిఎలో పనిచేస్తూ స్వచ్ఛంద పదవి విరమణ చేసిన క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసరాజు టిక్కెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర కీలకనేత నాదెండ్ల మనోహర్‌ను కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. బలిజ సామాజిక వర్గానికి చెందిన అతికారి దినేష్, క్రిష్ణ కూడా జనసేన టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. ఈనేపథ్యంలో పొత్తుల్లో అవకాశం లభిస్తుందా లేదా అన్న టెన్షన్ మదనపల్లె, రాజంపేట నియోజకవర్గ జనసేన నేతల్లో కూడా ఉంది. రెండు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి జనసేన నేతలు కూడా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈనెల 27న పీలేరులో జరిగే రా... కదలిరా సభలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కొన్ని అసెంబ్లి సెగ్మెంట్లకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం ఉన్నా ఉన్నతస్థాయి పార్టీవర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు అధికారికంగానే పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో ఒకేసారి 72 మందిని ప్రకటిస్తారని తెలుస్తోంది. ప్రధానంగా రాయచోటి, రాజంపేటలో అభ్యర్థుల ఎంపిక పార్టీ అధినేతకు క్లిష్టంగా మారింది.




## అన్నమయ్య జిల్లాలో

# 2024 ఎన్నికల ప్రచారానికి శ్రీకారం..!

## వైఎస్ఆర్‌సిపి కార్యాలయాన్ని ప్రారంభించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి

అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల హంగామా అన్నమయ్య జిల్లాలో ఆదివారం మొదలైంది. ఇందుకు రాజంపేట వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా ఎంపికైన కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి శ్రీకారం చుట్టారు. రాజంపేటలోని నూనెవారిపల్లె రోడ్డులోని తన స్వగృహంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారం కోసం ప్రత్యేక కార్యాలయాన్ని సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి అమర్‌నాథరెడ్డి ప్రారంభించారు. దీంతో అన్నమయ్య జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార ఆర్భాటం రాజంపేటలో మొదలెట్టినట్లయ్యింది. విపక్ష తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జనసేనతో పొత్తు ఏర్పాటు చేసుకొని అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్న నేపథ్యంలో అధికార వైఎస్ఆర్‌సిపి అభ్యర్థుల ఎంపికలో దూకుడుగా వెళ్ళడమే కాకుండా అభ్యర్థుల ఎంపిక పూర్తిచేసి ప్రచారం చేసుకోవాల్సిందిగా ఆదేశించడంతో రాజంపేటలో కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పీ ఛైర్మెన్‌గా ఉన్న ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తనతో పాటు పార్లమెంటు అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ డిజిటల్ బ్యానర్స్ ఏర్పాటు చేయడంతో పాటు కరపత్రాలు, పోస్టర్స్‌ను కూడా సిద్ధం చేసుకొని ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించారు. గత నాలుగేళ్లుగా తన స్వగ్రామమైన ఆకేపాడులోని తన ఎస్టేట్‌లో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించుకుంటూ వచ్చిన ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఉద్ధేశ్యంతో హంగు ఆర్భాటం లేకుండా రాజంపేటలో కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మెన్ పోలా శ్రీనివాసులురెడ్డి, అన్నమాచార్య విద్యా సంస్థల ఉపాధ్యక్షులు చొప్పా యల్లారెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్‌బాషా, రాజంపేట జడ్పీటీసీ పెంచలయ్య, ఎంపిటిసి ఈనాడు శ్రీను, మందపల్లి సర్పంచ్ హరి, రోళ్లమడుగు సుబ్బరాజు, సర్పంచ్ మౌలా, పార్టీ నేతలు మహేష్‌రెడ్డి, తిరుపతి గీతా, చెంచురెడ్డి, గడ్డం సుబ్బారెడ్డి, కృష్ణాలాడ్డి శ్రీనివాసులు యాదవ్, కళ్యాణ్‌రెడ్డి, సాంబశివ శ్రీను, కూటాల్‌రెడ్డి, రామచంద్రరాజు అమర్‌నాథరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాం క్షలు తెలిపారు.








# వరుస వలసలతో పుంజుకుంటున్న తెదేపా

## పీలేరు, కేవి.పల్లె మండలాల నుంచి వైసీపీ నుంచి తెదేపాలోకి

## కండువాలు కప్పి ఆహ్వానించిన తెదేపా జాతీయనేత నల్లారి





పీలేరు, జనవరి 21 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పీలేరు, కేవి.పల్లె మండలాల నుంచి వైసీపీ నుంచి భారీగా తెదేపాలోకి చేరారు. కేవి.పల్లె మండలం నూతనకాలువ పంచాయతీకి చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి, గర్నిమిట్ట గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ నల్లపరెడ్డి, హరినాథరెడ్డి, మోటుపల్లెవాండ్లపల్లె గ్రామానికి చెందిన అమరనాథ్‌రెడ్డి, పీలేరు మండలం తలపుల గ్రామానికి చెందిన ఏవి. నాగిరెడ్డి, వెంకటరమణలను సాదరంగా తెదేపా కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. పీలేరు మండలం తలపుల గ్రామం నుంచి మురళీమోహన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు కేవి.పల్లె మండలం నుంచి మాజీ జడ్పీటీసీ హరినాదరెడ్డి, అమరనాథరెడ్డితో పాటు పలువురు ప్రముఖనాయకులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. కేవి.పల్లె పీలేరు మండలాల్లోని ప్రజలు అభి మానులు పూలహారాలు, మంగళహారతులతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ తెదేపాలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించి గ్రామాల్లో తమ సమస్యలకు పరిష్కారమార్గం చూపు తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి పని చేయండి అందు బాటులో ఉంటానని తెలిపారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు కులాలు, మతాలు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మంటల్లో చలికాంచుకుంటున్నారని రాష్ట్రంలో వ్యవస్థలను నాశనం చేశారని, ఆర్భాటాలు, హంగులు తప్ప చేసేదేమీ లేద న్నారు. రాష్ట్రం అప్పుల నుంచి బయట పడాలంటే ఆంధ్రప్రదేశ్ అభివద్ధి ప్రధాత, అపరచాణిక్యుడు చంద్రబాబు సీఎం కావాలన్నారు. పీలేరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా తన పదునైన రాజకీయ వ్యూహంతో బలమైన అస్త్రాన్ని ఉపయో గిస్తూ అందరితో మమేకమై ముందుకు దూసుకుపోతున్నారు. తనదైన శైలిలో కార్యకర్తలతో కలిసి అభిమానుల్ని ఆకట్టుకుం టున్నారు. నియోజకవర్గంలోని ఎదురులేని నాయకుడిగా చరిత్ర సష్టించబోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజం పేట పార్లమెంటు పరిది పీలేరులో ఈనెల 27న చంద్రబాబు చేపట్టే రా,. కదలిరా.. కార్యక్రమంతో నియోజకవర్గంలో వరుస వలసలతో తెదేపా పుంజుకుంటుంది. తెదేపా జనసేన పొత్తుతో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి విజయం సాధించ బోతున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్య కర్తలు అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.


## బిసీలకు ప్రాధాన్యత కల్పించాలి

2లో

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడంరెడ్డి బాబు



## 31న విజయవాడలో యుద్ధభేరి మహాసభ

2లో

## అక్షింతలు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

ఖాజీపేట,జనవరి 21,ప్రభాతవార్త



అయోధ్యలో రేపు విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి ఖాజీపేట మండలానికి పట్టు వస్త్రాలు పంపించారు. అందులో భాగంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆదివారం అగ్రహారం రామాలయంలో మండలంలోని అన్ని గ్రామాల రామాలయాలకు పట్టు వస్త్రాలతో సహా అక్షింతలు కూడా పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ నినాదాలు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సుబ్రహ్మణ్యం, రాజశేఖర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రాయలసీమ నిజదర్శన దీక్షను జయప్రదం చేయండి

### రైతు నాయకుడు ఏ.వి.రమణ

మైదుకూరు రూరల్,జనవరి 21,ప్రభాతవార్త:



రాయలసీమ అభివృద్ధి,రైతుల సాగునీటి పెండింగ్ పనులు,నూతన ప్రాజెక్టు ల కోసం నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో ఈ నెల 27వ తేదీ జరిగే రాయలసీమ నిదర్శన దీక్షను జయప్రదం చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏ.వి.రమణ అన్నారు. రైతు సేవా సమితి నియోజకవర్గ,మండల నాయకులతో కలిసి మైదుకూరు మండలం వనిపెంటలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ప్రజలను సమా వేశపరిచి రాష్ట్రాన్ని పాలించే వారు రాయలసీమ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిం చడంలో రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడంలో రాష్ట్రం ఏర్పడినప్పటి నుం డి ఇప్పటివరకు రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని జరుగుతున్న అన్యా యా న్ని వివరించి ఇప్పటికైనా సమాజంపైన అవగాహన కలిగినటువంటి మేధావులు, విద్యావంతులు,యువకులు, రైతులు రాయలసీమ హక్కుల పైన, రాయలసీమ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగస్వాములై జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని అప్పుడే పాలకులు రాయలసీమ సమస్యల పైన స్పందిస్తారని ప్రజా సంఘాలు పార్టీలు విరివిరిగా బలహీనమై ఉద్యమిస్తా ఉంటే పరిస్థితి ఇలా గనే ఉంటుందని కావున రాయలసీమ సమస్యల పైన సాగునీటి ప్రాజెక్టులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమల పైన, సమగ్ర అవగాహన కలిగిన బొజ్జ దశరథ రామిరెడ్డి, నాయ కత్వంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వ ర్యంలో నంద్యాలలో ఈ నెల 27వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 3:00 గంటల వరకు జరిగే నిజదర్శన దీక్ష కార్యక్రమం జయ ప్రదములో రైతు లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి నాయకులు పోకల రామయ్య (తిప్పి రెడ్డిపల్లె), కత్తి నాగిరెడ్డి, నానుబాల శివయ్య, కోటయ్యగారి గురుశంకర్, వడ్డే శ్రీని వాసులు, పోలయ్య పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



మైదుకూరు జనవరి 21, ప్రభాత వార్త

మైదుకూరు పట్టణంలోని పెప్సీ గ్రౌండులో గణేష్ రాయల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను అర్బన్ సర్కిల్ ఇన్స్పె క్టర్ ఏ.పి.మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీర దృఢత్వానికి ఎంతో అవసరమని తెలిపారు.క్రీడాకారులకు గెలుపు - ఓటములు సాధారణమని, క్రీడలను పట్టుదలతో రాణించాలని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నిమెంటులో 36జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఇందుకు గాను మొదటి బహుమతి 50 వేల 16రూపాయలు,రెండవ బహుమతి 30వేల 16రూపాయలు ఇస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్సై రమణ, టిడిపి నాయకులు పాశం మారుతి, లాయరు కామనూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పరమేశ్వర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కడప జనవరి 21, ప్రభాతవార్త



చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లి హరిజనవాడ గ్రామానికి చెందిన చిన్నోడు ఇటీవల మరణిం చిన విషయం తెలుసుకున్న తన తోటి స్నేహితుని మృతికి ఆర్థిక సహాయం చేసిన తుమ్మల పరమేశ్వర్ రెడ్డి వారి కుటుంబానికి పదివేల 500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మంచి మనసు చాటుకున్నాడు. కార్యక్రమంలో చింతపల్లి మండలం టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వెంకటసుబ్బయ్య, శివయ్య పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి

### తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి



ముద్దనూరు, జనవరి 21, ప్రభాతవార్త

బంగారు భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించాలని జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెనికలపాడు గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామా నికి వచ్చిన భూపేష్‌కు నాయకులు శాలువాలు కప్పి, గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికి, బాణాసంచా పేల్చుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాల మద్దతుగా కోలాటాలతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, యువకు లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవ త్సరాల నుండి 59సంవత్సరాల వరకు కుటుంబంలో ఎంత మంది మహిళలు ఉన్న ఒక్కొక్కరికి సంవత్సరానికి 18,000 రూపాయలు ఇస్తారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికి ఒక్కొక్క రికి ఏడాదికి 15వేలు అందిస్తారన్నారు. ప్రతి రైతుకు ఏటా 20వేలు ఆర్థికసహాయం అందిస్తారన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఫ్రీగా అందిస్తారన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, పేదలను సంపన్నులు చేయడమే చంద్రబాబు ఉద్దేశం అన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును, జమ్మలమడుగులో ఎమ్మెల్యే గా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, యర్రగుంట్ల ఇంచార్జ్ జయరామిరెడ్డి, రాష్ట్ర కార్య దర్శి రమణారెడ్డి, పెనికల పాడు గ్రామనాయకులుబాబు, అంజి, వేణుగోపాల్, శంకర్, సునీల్, ఎం.సుబ్బరాయుడు, ఎం.నరేష్, జి.నరేష్, జనార్ధన్, శ్రీను, ముద్దనూరు, యర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ మండల కన్వీనర్ జగదీష్, జనసేన పార్టీ యువసైన్యం, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఉనికి కోసమే తనపై విశ్వ ప్రచారం

### ప్రవీణ్, వరదల అబద్ధపు వ్యాఖ్యలపై విరుచుకుపడిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, జనవరి 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో ఇటీవల ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరుపుతున్న పోలీ సు దాడులపై తనపై విశ ప్రచారా నికి దిగిన టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ కుమార్ రెడ్డి అబద్ధపు వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విరుచుకుపడ్డారు. ఆదివారం స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న సగర కులస్థుల ఆత్మీయ సమా వేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక టిడిపి నాయకులు ప్రవీణ్, వరదల అసత్య ప్రచారాలపై ఆయన మండిపడ్డారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న పోలీసు దాడులతో సామాన్యులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లాలోనే మొదటిసారిగా తానే స్పందించి వ్యాపారులకు మద్దతుగా నలిచి సంఘీబావం తెలిపిన సంగతి గుర్తుచేశారు. రాష్ట్ర ఉన్నతాధికారి డిజిపిని వ్యాపారులతో కలిసి విన్నవించేందుకు అనుమతులు కూడ తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం మరియు జిల్లా వ్యాప్తంగా పోలీసు దాడులతో లక్షల రూపాయలకు రసీదులు లేవన్న కారణంతో నగదును సీజ్ చేశారన్నారు. అందులో భాగంగానే ప్రొద్దుటూరులో కూడ దాడులు జరిగాయన్నారు. ప్రతిపక్ష నాయకులు కేవలం ఒక రాజకీయ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిత్వం కోసం తనపై అబద్ధాలతో పోలీసు దాడుల వెనుక ఎమ్మెల్యే రాచమల్లు ఉన్నారని విశ ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మరి జిల్లా స్థాయిలో జరుగుతున్న దాడులకు ప్రతిపక్ష నాయకులు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ఇంత వరకు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి ప్రజాసమస్యల పట్ల ఏనాడు పోరాటం చేసిన దాఖలాలు లేవన్నారు. కేవలం మీడియాను అడ్డుపెట్టుకొని తనపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి కేవలం తనకు నచ్చని వారిని తులముట్టించడానికి ఆలోచన చేస్తాడు తప్ప జాలి దయాగుణం లేవన్నారు. మీరు ఎన్ని సర్కస్‌లు చేసినా టిడిపి అభ్యర్థిత్వం ఒకరికే వస్తుందన్న నిజం తెలుసు కోవాలని సూచించారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న పోలీసు దాడులలో ఏది వాస్తవం ఏది అవాస్తవం అన్న నిజాన్ని విజ్ఞులైన ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో మానవతా విలువలతో పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటుంటే మరోపక్క టిడిపి నాయకుల ప్రచారాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని దుయ్య పట్టారు. ఇకనైన నీతివంతమైన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు చేయడం ఎమ్మెల్యేకు తగదు

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 21, ప్రభాతవార్త



కమలాపురంలో నిర్వహించిన రా కదలిరా చంద్రబాబు సభకు జన సమీ కరణకు డబ్బులు పంపిణి చేశారని నిరాధార ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి తగదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19వతేదిన కడప పార్లమెంటరీ పరిధిలోని కమలాపురం నియోజికవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా సభకు 500 నగదు, మద్యం, బిర్యాని ఇచ్చి తాము జనాన్ని సమీ కరించామన్న ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు. అదే రోజు విజయవాడలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు ఎమ్మెల్యే తీసుకెళ్లిన వారికి రవాణ, భోజన సదుపాయాలు కల్పించిన విధంగా తాను కల్పించానని స్పష్టం చేశారు. తాను డబ్బులు పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే నిరూపించగలరా అని ప్రశ్నించారు. సీఎం జగన్ చెప్పిన మద్యపాన నిషేధం ఏమైందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పట్టిం చుకోలేదన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కూడా తాను అవసరమైన ప్రతిసారి కలిసేవాడినని, ఇప్పుడు వారి సీఎంను ఎమ్మెల్యే ఎన్నిసార్లు కలిశారో స్పష్టం చేయాలన్నారు. జగన్ పరదాల చాటు ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. స్టీల్ ప్లాంట్ కూడ సొంత జిల్లాలో కట్టలేని దుస్థితి ఉందన్నారు. ప్రొద్దుటూరులో కూడ మున్సిపల్ నిధులు కాకుండా ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నిధులు కూడ అభివృద్ధికి తేలేదని విమర్శించారు. అలాంటి ముఖ్యమంత్రి గురించి గొప్పలు చెప్పడంలో అర్థం లేదన్నారు. ప్రొద్దుటూరులో క్లాక్ టవర్ నిర్మాణం వలన ప్రజాధనం దుర్వినియోగం అని, ఆ స్థానంలో కాంప్లెక్స్ కట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, వెంకటకొండయ్య పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త

ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్, కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. 21వ తేది ఆదివారం నాడు 34వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి 46మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 25మందికి ఉచితంగా ఈసీజి మరియు 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగుచికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 30మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## నేడు శివాలయంలో విశేష కార్యక్రమాలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త

నేడు అగస్తేశ్వరాలయంలో విశేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఆలయ కార్యనిర్వాహణాధికారి శంకర్‌బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్య రామ జన్మభూమిలో శ్రీ అయోధ్య రామ మందిరము అధ్భుతంగా నిర్మించబడిన ఆలయములో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్ట ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంటల మధ్య జరుగుతున్న సంధర్భంగా ప్రొద్దుటూరు నందు వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ స్థానం (అమ్మవారి శాల) వద్ద నుండి 108మంది ముత్తైదువులచే సుగంధ జలముతో నింపిక కళశములను తీసుకొని శోభాయాత్రగా అమ్మవారి శాల నుండి ఉదయం 8-00గంటలకు ప్రారంభమై బంగారు అంగళ్ల వీధి, దర్గాబజారు, పప్పుల బట్టి బజారు, లైట్‌పాళెం సెంటరు మీదుగా శివాలయంలోనికి చేరుతుం దని, అనంతరం దేవస్థానంలోని శ్రీ అభయ వరద సీతారామస్వామి గుడిలో స్వామివారికి అభిషే పూజా కార్యక్రమాలు జరుగుతుందని వివరించారు. మరియు ఉదయం 8గంటల నుండి విశ్వహిందూ పరిషత్, రామభక్తుల బైక్ ర్యాలీ పుర వీధుల గుండా మైదుకూరు రోడ్డు తిరిగి శివాలయం వద్దకు చేరుతుందని, అనంతరం ఉదయం 9గంటల నుండి దేవస్థానములో శ్రీరామ సంకీర్తనలు, అన్నమయ్య సంకీర్తన విభావరి, తాళముల భజన కార్యక్రమములు జరుగునని కార్యక్రమములు అయోధ్య శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవమును దేవస్థానములో పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటుచేసి ప్రత్యక్ష ప్రసారమునకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమములకు భక్తాదులు, పుర ప్రజలు, పెద్ద సంఖ్యలో విచ్చేసి తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకొని కృపా కటాక్షం పొందవలయునని కోరారు.

## మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త



స్థానిక సాయిశ్రీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కె.కాతమ్మ అనే వృద్ధురాలికి తొడ ఎముక విరగడం వలన ఓ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యులు అయిన బాలమురళీ మరియు గంగాధర్ అనే యువకుల చేత సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి, సాయి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త

నేడు శ్రీ సీతారామ స్వామివార్లకు మెయిన్ బజార్‌లోని అమ్మవారి శాలలో పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ పట్టణాధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఆలయ ప్రదక్షిణ, శ్రీమహాగణపతి పూజ, పూర్ణాహుతి తదుపరి అయోధ్యలో శ్రీ సీతారామచంద్రమూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సంధర్భంగా అదే సమయంలో శ్రీ సీతారామ స్వామివార్లకు పట్టాభిషేక మహోత్సవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానము అమ్మవారిశాల నందు నిర్వహించబడునని వివరించారు. భక్తాదులు ప్రసాదం స్వీకరించాలని కోరారు.

## భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే భూములు గోవిందా

### మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :

భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే మీ భూములు గోవిందా గోవిం దా అని రాజకీయాలు నీతి నిజా యితీతో చేయాలని దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా జగన్ టీం పని చేస్తుందని రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ముఖ్యమంత్రి అజ్ఞానం తో తీసుకొచ్చిన భూ రక్షణ చట్టం అనేది చాలా ఆందోళన కలిగించే విధంగా ఉంద ని ఎవరికి ఎవరి భూములకు ఎవరు రక్షణ కల్పిస్తున్నారో ప్రజల ను అయో మయంలో పడేసిందని అన్నారు. అసలు ఈ రాష్ట్రంలో నీతి నిజాయితీ తో కూడి న రాజకీయాలు ఈ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్నారా అని మండి పడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనబడడం లేదని, ఇసుక దగ్గర నుంచి మొదలుకొని కొండలను కూడా కరిగించు కొని తినడమే లక్ష్యంగా పని చేస్తుందని ఆయన ఆరోపించారు. అసలు ఈ రాష్ట్రానికి జగన్ ఏం చేశారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎలా అడుగు తారని ప్రశ్నించారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల కోసం 27 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తుంగలో తొక్కిం దని ఆయన మండిపడ్డారు. 200 యూనిట్లు ఉచిత కరెంట్ అన్ని చెప్పి అమలు చేయలేదని, చెత్తపై పన్ను వేసిన ముఖ్యమంత్రి జగన్ మో హన్‌రెడ్డి చరిత్రలో నిలిచారన్నారు. సామాజిక న్యాయం అని చెప్పుకొనే జగన్ రెడ్డి 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారని ప్రశ్నించారు. చెల్లికి న్యాయం చేయలేని వారు ఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ఎద్దేవ చేశారు. విలువలు లేని వ్యక్తులు రాజ కీయాలకు అనర్హులని వెంటనే ఈ వైఎస్ఆర్‌సిపి గుండాలను ఈ రాష్ట్రం నుంచి రాబోయే ఎన్నికల్లో తరిమి కొట్టాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సంబేపల్లి మాజీ జడ్పిటిసి మల్లు నర్సా రెడ్డి, గాలివీడు మండల నాయకులు సత్యారెడ్డి, చిన్న మండెం మండల అధ్యక్షులు చిన్న రెడ్డెయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ఇందిరా భవన్‌లో యూత్ కాంగ్రెస్ వేడుకలు



కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:

ఈనెల 21వ తేదీ ఆదివారం ఏపీ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు బండి సుమంత్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైఎస్ షర్మిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సుమంత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో విజయఢంకా మోగించ నుంద న్నారు. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయన్నారు. ప్రజల బాధ తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, కడప ఉక్కు, విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ ఆపాలన్నా అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ప్రజలం దరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దు టూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యవంశీ యాదవ్, పులివెందుల యూత్ కాంగ్రెస్ కొమ్మది శ్రీసాయి,యూత్ కాంగ్రెస్ నాయకులు చక్రి, ప్రభు కుమార్, శ్యాంకుమార్, వినోద్, చిన్న పాల్గొన్నారు.

## 31న విజయవాడలో యుద్ధభేరి మహాసభ



కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త

మాదిగల ఓట్లతో గద్దెనెక్కిన సీఎం జగన్ ఏమాత్రం మాదిగల పట్ల కనికరం లేకుండా ఎస్సీ వర్గీకరణ విషయంగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని ఏపీ మాదగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకటే శ్వరరావు మాదిగ పేర్కొన్నారు. గత ఎన్నికలతో పాటు త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైతం రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వేషన్ సీట్లలో మాదిగల కన్నా మాల వర్గానికే వైసీపీ సర్కార్ ఎక్కువ ప్రాధా న్యత ఇస్తున్న తీరు బాధాకరమన్నారు. ఇప్పటికైనా త్వరితగతిన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటులో ఆమోదించేలా సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 31న గుంటూరులో తలపెట్టిన మాదిగ ఉప కులాల యుద్ధభేరి మహాసభకు చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు, తెలుగు రాష్ట్రాల కార్యదర్శి మునెయ్య, జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాదిగ, జిల్లా అధికార ప్రతి నిధి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రాములయ్య పాల్గొన్నారు.

## అనంతగిరిలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం

జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త

స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పుష్యమాస శుద్ధ ద్వాదశి సోమవారం అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠ పర్వదినాన అనంతగిరి గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి స్వామి వారి కృపా కటాక్షం పొందాలని కోరుకుంటున్నామని ఆహ్వానితులు రాధాకృష్ణయ్య, అన్నపూర్ణ, ఆశ్రిత్‌లు తెలిపారు.

## బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడంరెడ్డి బాబు



కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త

నగరంలోని నేక్‌నామ్ కళాక్షేత్రంలో ఏపీ బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో ఆదివారం బీసీ గర్జన సభ నిర్వహించారు. తొలుత బీసీ నాయకులు అంబే ద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న బీసీ గర్జనకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రస్తుత పాలకుల తీరుతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఒక వైపు ఉద్యోగాలు, మరో వైపు ఉపాధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు, పెట్రో ఉత్పత్తుల ధర పెరగ డంతో సామాన్య ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో ప్రజలకు ఉచితాలు వద్దని, విద్య, ఉపాధి, వైద్య రంగాల్లో సమాన అవకాశాలు కల్పిం చాలని సూచించారు. బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ఇంటి స్థలాలు కేటాయించాలని, వ్యవసాయ భూములు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, టీడీపీ, బీజేపీ నాయకులు, అన్ని కులాల సంఘం నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## డిస్మిస్ నోటీసులు ఇస్తే మేమేంటో చూపిస్తాం

### ఒంటికాళ్లపై నిరసన తెలిపిన అంగన్వాడీలు

రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :




రాష్ట్ర ప్రభుత్వం తమ సమ స్యలు సానుకూలంగా పరిష్కరించ కుండా డిస్మిస్ నోటీసులిస్తే ప్రభు త్వానికి తడాఖా చూపిస్తామని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి ఏఐటి యూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఒంటికాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మె శనివారం నాటికి 41వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరిస్తూ వేధిస్తూ నియంత పాలన కొనసాగు తుందని ఆరోపించారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిర సనలో పుల్లయ్య, అంగన్వాడీ కార్యవర్గ సభ్యులు సుజాత, తులసి, కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మార్క్స్ ఎంగెల్స్ కలలను సాకారం చేసిన లెనిన్

### ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా లెనిన్ చేసిన సేవలను స్మరించుకుంటూ కోట్లాది మంది ప్రజలు లెనిన్ అడుగుజాడల్లో పయనిస్తున్నారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. లెనిన్, శత వర్ధంతి వేడుకలను కాగితాలపెంటలోని ఆర్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో కామ్రేడ్ ప్రసాద్ అధ్యక్షతన వర్ధంతి సభను నిర్వహించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లెనిన్ ఓ ప్రాంతానితో రాష్ట్రానికో, దేశానికి సంబంధించిన వ్యక్తి కాదని ప్రపంచ ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా నాయకుడని అభివర్ణించారు. కారల్ మార్క్స్, ఎంగెల్స్ కలలు కన్నా కమ్యూనిస్టు స్వప్నాన్ని మొదటిసారి ఆచరణలో రుజువు చేసి ప్రపంచంలోనే మేటిగా నిలబెట్టిన మార్క్సిస్ట్ మహో పాధ్యాయులని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, చాంద్‌బేగం, రవి, అజయ్, లోకేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గంగన్న, ఖాసీం, పెంచలయ్య, చిన్నోడు, మునేంద్ర, ఆర్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళి

ఓబులవారిపల్లె, జనవరి 21, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామంలో గడ్డం వీర నారాయణ రాజు మాతృమూర్తి గడ్డం పార్వతమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి నివాళి అర్పించారు. ఆయన వెంట చెంగల్‌రాజు, ప్రతాప్‌రాజు, సుబ్బరాజు వెంకటరమణ అజయ్ బాబు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్ ఉన్నారు.

## నేడు సంబేపల్లెలో జయహో బీసీ సమావేశం

సంబేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త

సంబేపల్లె మండల కేంద్రంలో తెదేపా ఆధ్వర్యంలో సోమవారం జయహో బీసీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండల పరిధిలోని బీసీ నాయకులతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని కోరారు. జయహో బీసీ సమావేశంతో పాటు ఈనెల 27వ తేదీ అన్నమయ్య జిల్లా పరిధిలో పీలేరులో జరిగే రా కదలిరా కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు హాజరవుతున్న సందర్భంగా సమావేశంపై చర్చించనున్నట్లు తెలిపారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు




కడప కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త

కడప శిల్పారామంలో ఆహ్లాద కరమైన వాతావరణంలో చిన్నారులు తమ డాన్స్ ప్రతిభతో సందర్శకు లను, వీక్షకులను అలా అలరిం చారు. ఆదివారం కడప శిల్పా రా మంలోని శిల్ప కళా వేదికపై కడప వర్షిణి డాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు కూచిపూడి, సినీ, భక్తి, పల్లె, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలన అధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

# భారతీయులకు నేడు శుభప్రదమైన దినం

గంగారపు రాందాస్‌చౌదరి



మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :

నేడు అయోధ్యలో రామమందిరం ప్రారంభం జరుగుతున్న శుభ సందర్భంగా భారతీయులందరికి కులమతాలకు అతీతంగా నేడు ఎంతో శుభప్రదమైన రోజని జనసేన రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు రామమందిర నిర్మాణానికి ట్రస్టు, ప్రభుత్వం నుంచే కాకుండా ప్రజల నుంచి విరాళాలు సేకరించాలని ఆదేశాల రావడంతో ఇందులో రూ.3500కోట్లు విరాళాలు వచ్చి ట్రస్టుకు అందించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్ళుగా లక్షలాది భారతీయుల బలిదానం వల్ల ఏర్పడిన అయోధ్య రామ మందిరాన్ని నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లిం సోదరులు అందరూ పాదయాత్రలు చేసి రామమందిరం నిర్మాణం పనులు పూర్తి చేసుకొని బాలరాముని విగ్రహ ప్రారంభం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, సనాఉల్లా, గజ్జల రెడ్డప్ప, చంద్రశేఖర్, రూరల్ ఉపాధ్యక్షులు పురం నగేష్, కల్లూరు లక్ష్మీ నారాయణ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రాజారెడ్డి, గిరి, జనార్ధన్, జంగాల గౌతం, ఆదినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న వాల్మీకిసంఘం కార్యాలయం ప్రారంభం

వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు



మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :

పట్టణంలో ఈనెల 28న వాల్మీకిసంఘం కార్యాలయం ప్రారంబోత్సవానికి వాల్మీకి కుటుంబసభ్యులందరనూ తరలి రావాలని ఆసంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వాల్మీకులు విద్య, వైద్య ఉపాధి, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, చైతన్యం, అభివృద్ధి కోసం నిరంతరం వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో 28న ఆదివారం పిఅండ్‌టి కాలనీ, శ్రీరామ్ కాలనీలో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి ప్రజలు, వాల్మీక సోదరులు తరలి రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వాల్మీకిసంఘం ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహా, పట్టణ అధ్యక్షులు వలసల మంజునాథ్, నరసింహులు, అరవ నిర్మలమ్మ, వలసల శ్రీనివాసులు, అర్జున్, కురబలకోట మండల నాయకులు దొమ్మన్న, యనమల రమణ, జైరామ్, మాలేపాడు నాగరాజు, నరసింహులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి సోషలిస్టు సమాజాన్ని పరిచయంచేసిన విఐలెనిన్

సిపిఐచే ఘనంగా వర్ధంతి వేడుకలు



మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :

ప్రపంచ విప్లవకారుడు కామ్రేడ్ విఐ లెనిన్ శతవర్ధంతిని సిపిఐ నాయకులు ఆదివారం ఎస్టీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాన్లడుతూ ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థను మానవ సమాజానికి ప్రమాదమని ఈసమాజం దోపిడి సమాజానికి పెట్టుబడిదారి సమాజం కొనసాగినన్ని రోజులు దోపిడి కొనసాగుతుందని తెలిపారు. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు గుండెల్లో వణుకు పుట్టించిన ప్రవంప విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్ అన్నారు. పెట్టుబడిదారి సమాజం దృక్పదమే శ్రమ దోపిడి సమాజం మార్పు సమసమాజ నిర్మాణం అనివార్యమని తెలిపారు. కలుం, మతంపైన రాజకీయాలు చేస్తూ మనుష/్యల మధ్య విబేధాలకు సృష్టిసూ మతవాదులు, పెట్టుబడిదారులు దేశాన్ని దోచుకుంటూ, సంపదను ప్రజల నుంచి కొల్లగొడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, మహిళా సంఘం జిల్లా కారనయదర్వి సుమిత్రమ్మ, లీలావతి, కార్యవర్గ సభ్యులు తిరుమల, దేవ సూరి, రెడ్డి శోభ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శీన, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.


# మదనపల్లె వన్‌టౌన్ ఎస్ఐగా బాలక్రిష్ణ

మదనపల్లెక్రైం, జనవరి 21 ప్రభాతవార్త :



పట్టణ వన్‌టౌన్ ఎస్ఐగా ఆదివారం బాలక్రిష్ణ స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ బాలక్రిష్ణ కేవిపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా, రాయచోటి సైబర్ సెల్ ఎస్ఐగా పని చేశారు. బదిలీపై జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు, డిఎస్‌పి కేశప్పల అనుమతితో వన్‌టౌన్ ఎస్ఐ బాద్యతలు స్వీకరించారు.

# టీడీపీలో భారీ చేరికలు



బద్వేలు , జనవరి21(ప్రభాతవార్త ):

మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ రెడ్డిల ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా విజయమ్మ, రితేష్‌రెడ్డిలు మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే అబివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఇప్పటికై వైసీపీ నాయకులు చేపట్టిన విధానాలతో ప్రజలు విసిగి వేశారని, అలాగే బాబుష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటీ పథకానికి కూడా ఆకర్షితులై టీడీపీలో భారీగా వలసపలు పెరుగుతున్నాయన్నారు. టీడీపీలో చేరిన వారిలో వెంకటసుబ్బారెడ్డి, చరణ్, పెనుగొండ వెంకటరమణ, కూరాకు రామచంద్ర, పెదుళ్లపల్లి సూర్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగళరెడిడ్డి, నాయకులు నరసింహనాయుడు, చెన్నక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాంకు బయలు దేరుతుండగా అంగన్‌వాడీలను నిర్బంధించిన ప్రభుత్వం

సిపిఎం నాయకులు నిరసన



మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త:

జగనన్నకు చెబుదాంకు బయలుదేరిన అంగన్‌వాడీలను ప్రభుత్వం ఆదివారం బలవంతంగా రైలునుంచి దింపించి నిర్బందించింది. అంగన్‌వాడీలకు గత 42రోజులుగా సమ్మె చేసి సమస్యలపు పట్టించుకోని ప్రభుత్వ వైఖరికి నిరసనగా జగనన్నకు చెబుదాం అనే పేరుతో కోటి సంతకాలు సేకరించి విజయవాడలో ముఖ్యమంత్రికి అందజేయాలని బయలుదేరిన అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బందం ప్రయోగించింది. స్థానిక సిటిఎం రైల్వేస్టేషన్ నందు విజయవాడకు బయలుదేరిన అంగన్‌వాడీలను సిటిఎం రైల్వేస్టేషన్‌లో దౌర్జన్యం చేసి బలవంతంగా రైలు ఎక్కుతున్న మహిళలను దింపేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, అంగన్‌వాడీఆలకు మద్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎస్ఐ రామక్రిష్ణ వైఖరిని నిరసిస్తూ సిపిఎం జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు నిరసన చేశారు. సమ్మె చేస్తున్న అంగన్ఎడీల సమస్యలు పట్టించుకోకపోగా బెదిరింపులకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జగనన్నకు చెబుదామని బయలుదేరిన వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమం మరింత ఉదృతం అవుతుందని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్షరాలు డిఆర్‌మదురవాణి, సిఐటియు మండల కార్యదర్శి గంగాదేవి, వసుంధర, సుందరి, రత్నమ్మలు పాల్గొన్నారు.

# కండక్టర్ బాబ్జీ నిజాయితీ



మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :

బస్సులో ఓ ప్రయణీకుడు మరిచిపోయిన పర్సును ఆందజేసి కండక్టర్ నిజాయితీ చాటుకొన్నాడు. మదనపల్లె వన్‌డిపో మదనపల్లె-తిరుపతి బస్సు సర్వీసులో సునీల్‌కుమార్ అనే ప్రయాణీకులు పర్సును మర్చిపోయి వెళ్లిపోయాడు. గమనించిన కండక్టర్ ఎస్.బాబ్జి డ్రైవర్ జీవి ప్రకాష్‌లు పర్సును ఆర్టీసి డిప్యూటీ సూపరిండెంట్ బీవి.నాయక్‌కు అందజేశారు. అందులో రూ.2.120లు, ఏటిఎం కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డులను అందజేశారు. కండక్టర్ బాబ్జి, డ్రైవర్ జీవి ప్రకాష్‌లను డిఎం మూరే వెంకటరమణారెడ్డి అభినందించారు.

# కనుమరుగు అవుతున్న శీకాయ



రామసముద్రం, జనవరి 21 ప్రభాతవార్త :

రకరకాల షాంపూలు మార్కెట్‌లోకి రావడంతో శీకాయ, కుంకుడుకాయల పొడితో తలస్నానం చేయడం కనుమురుగు అవుతోంది. షాంపూలు వినియోగంలోకి రాకమునుపు తలస్నానం అంతా వీటి రసంతోనే చేసేవారు. గ్రామాలతో పాటు పట్టణ వాసులు వీటిపైనే ఆధారపడేవారు. అప్పట్లో ఎక్కడ చూసినా వ్యవసాయ గట్లు, కటవలు, భంజర భూముల్లో శీకాయ తోపులు, కుంకుడుకాయల చెట్లు ఉండేవి.మామూలుగా జనవరి మాసంలో శీకాయ దిగుబడి వచ్చేవి. కోత కోసిన శీకాయను ఎండబెట్టి మిషన్‌లో పొడి చేసి ఇంటిలో బద్రపరుచుకునేవారు. ఎప్పుడు తల స్నానం చేయాలన్నా ఈ పొడిని ఉపయోగించేవారు. దీని వల్ల వెంట్రుకలు రాలకపోవడం, చుండ్రు కనుమరుగు కావడం, కళ్ళు ఆరోగ్యంగా ఉండడం వంటి ప్రయోజనాలు ఉండేవి. రాను రాను శీకాయ, కుంకుడుకాయ వినియోగం తగ్గుతూ వస్తుంది. మార్కెట్‌లో ఉన్న పలు రకాల షాంపూలు వినియోగంలోకి రావడంతో నాటి శీకాయ, కుంకుడుకాయ కనుమరుగు అయ్యింది.ఎక్కడో అరుదుగా మాత్రమే ఈ చెట్లు ఉన్నాయి. మదనపల్లె, రామసముద్రం ప్రాంతాల్లో అక్కడక్కడా మాత్రమే ఈ చెట్లు దర్శనమిస్తున్నాయి.

# ప్రతి ఇంటా శ్రీరాముని జెండాలే...

-ఎక్కడ చూసినా రాముని దండే..

-రాముని జెండాలతో కళకలలాడిన గ్రామం



రామసముద్రం, జనవరి 21 ప్రభాతవార్త :

నేడు బాలరాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎంతో పవిత్రంగా రామసముద్రం మండలంలోని రాముని భక్తులు ప్రతి ఇంటిపై శ్రీరాముని జెండాలే దర్శనమిచ్చాయి. ఎక్కడ చూసినా రాముని దండే, కాషాయపు వస్త్రాలు, రామాలయంలో విగ్రహాల ముందు ప్రత్యేక పూజలు, జైరామ్ అంటూ నినాదాలు చేస్తూశ్రీరామున్ని శోబాయాత్రలో పాల్గొనేందుకు స్థానిక ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరణలుచేశారు. మండలంలోని గత రెండు రోజులు అసాంఘీక కార్యక్రమాలు మందు, పానియాలు, మాంసాకృతులు వంటివి గ్రామాల్లో వాడకుండ రాముని భక్తిని చాటుకొన్నారు. ప్రతి ఇంటి ముందు ముగ్గులు, గ్రామాల్లోని రామసేతు కులాలకు అతీతంగా అయోధ్యలో నిర్వహించే శ్రీరాముని విగ్రహ ప్రతిష్టను ఎదురుచూపులతో చూస్తున్నారు. తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో గ్రామ పెద్దలు చంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు, సర్దార్‌బాషా, వేణు, గిరి, సుబ్రమణ్యం, అంజి, దర్శన్, చరణ్ లు జెండాలు ఆవిస్కరణ గావించారు.

# సెబ్ సిఐ మల్లికా బదిలీ

ములకలచెరువు, జనవరి 21 ప్రభాతవార్త :



ములకలచెరువు ఎస్ఈబి సెబ్ సిఐగా విధులు నిర్వమిస్తున్న మల్లిక కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మల్లికా మాట్లాడుతూ తంబళ్ళపల్లె నియోకవర్గంలోని పెద్దమండ్యం, తంబళ్లపల్లె, పిటిఎం, ములకలచెరువు మండలాలకు చెందిన ప్రజలు ఎంతో మంచిగా సహకరించాలని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ములకలచెరువు ఎస్ఈబి స్టేషన్‌కు నూతన సిఐని నియమించాల్సి ఉంది.

# జనసేన, తెదేపా ఉమ్మడి అభ్యర్థుల విజయంకోసం కృషి చేద్దాం

జనసేన రాష్ట్ర నాయకులు మహేష్



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్తః


జనసేన, తెదేపా ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కషిచేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్సు మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక మండలంలోని మొరవవడ్డిపల్లె శ్రీవారం కళ్యాణమండపంలో కామిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మోహన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పాత పథకాలను అమలు చేస్తూ జగనన్న పేరు జోడిస్తున్నారన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని దాని ఓట్ల రూపంలో రాబట్టాలన్నారు. జనసేన పార్టీ అభ్యర్థులందరూ గెలిచే విధంగా ప్రతి జనసైనికుడు పని చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరు తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థులకే ఓట్లు వేస్తారన్నారు. జనసేన పార్టీ మండల అద్యక్షులు మోహన్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. కామిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జనసేనపార్టీ వైపు అడుగులు వేసి ప్రతి ఒక్కరి హదయాల్లో జనసేన పార్టీ ఆశయాలను నింపాలని ప్రతి కుటుంబం నుంచి జనసేన, తెదేపాకి ఓట్లు పడే విధంగా కషిచేయాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం పలువురు యువత జనసేన పార్టీలో చేరారు. ముందుగా జనసేన పార్టీ యువత భారీ ఎత్తున పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, అమరనారాయణ, గజేంద్ర, దనశేకర్, మోహన, సురేష్‌బాబు, సుబ్బయ్య, నరేష్, అన్ని మండలాల యువత, వీర మహిళలు పాల్గొన్నారు.

# పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కేవి.పల్లె, జనవరి 21ప్రభాతవార్తః

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బాజాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం అన్నారు. వికసిత్‌భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని మహల్‌రాజుపల్లె, తిమ్మాపురం గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అందుతున్న సంక్షేమ పథకాలు ఎక్కువశాతం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవే అన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వస్తువుల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు తాతయ్య, లక్ష్మీదేవి, వెంకటేష్, రామాంజులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విప్లవ నాయకుడి విఐ లెనిన్ వర్ధంతి వేడుకలు



రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :

కాయచోటి పట్టణం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట శనివారం నూతన ప్రపంచ మార్గదర్శి ప్రపంచ విప్లవ నాయకుడు వి.ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిజన గిరిజన బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనుభావుడు విఐ లెనిన్ ప్రజానీకం కొరకు అసమానతలు లేని ప్రపంచం కోసం విప్లవ పోరాటం నడిపిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, సుజాత, తులసి, సిపిఐ పట్టణ నాయకులు పుల్లయ్య రెడ్డి, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# రేషన్ బియ్యం పట్టివేత

మదనపల్లెక్రైం, జనవరి 21 ప్రభాతవార్త :

ఆటోసహా 300కిలోల రేషన్‌బియ్యం సీజ్ చేసి ఇద్దరి నిందితులను అరెస్టు చేశారు. ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ కథనం మేరకు పట్టణంలోని చంద్రకాలనీలో కాపురం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఆటోలో రేషన్‌బియ్యం తీసుకొని కర్నాటకాలకు తరలిస్తుండగా నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీసర్కిల్ వద్ద ఆటోతో సహా రేషన్‌బియ్యాన్ని సీజ్ చేసామన్నారు. పట్టుబడిన ఇద్దరిని అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అంగన్‌వాడీలను అక్రమ అరెస్టు ఆపలేవు



లక్కిరెడ్డిపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:

అంగన్‌వాడీలు తమ సమస్యల సాధన కోసం రాష్ట్ర అంగన్‌వాడీల పిలుపు మేరకు ఈనెల 22వ తేదీ విజయవాడకు తరలి వెళ్తారన్న ఉద్దేశంతో ఆదివారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని అంగన్‌వాడీలు తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట 42 రోజులుగా సమ్మె కొనసాగుతున్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈనెల 22వ తేదీ చలో విజయవాడ పిలుపు మేరకు అంగన్‌వాడీలు వెళ్తున్నట్లు వారు తెలిపారు. తిరిగి ముందస్తులో భాగంగా లక్కిరెడ్డిపల్లె పోలీసులు అంగన్‌వాడీలను అరెస్టు చేశారు. విజయవాడ వెళ్తే అరెస్టు చేసి కేసులు బనాయిస్తామని పోలీసులు అన్నట్లు కార్యదర్శి ఓబులమ్మ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తామని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తెలిపారు. లక్కిరెడ్డిపల్లె ఎస్సై విష్ణువర్ధన్ మా దగ్గర సంతకాలు తీసుకొని వదిలారని ప్రాజెక్టు కార్యదర్శి అన్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీ లీడర్లు ఓబులమ్మ, శ్రీవాణి, ప్రభావతి, రత్న, వెంకటసుబ్బమ్మ, నాగమణి, పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం సంతటకాలు తీసుకొని విడిచిపెట్టారని ఓబులమ్మ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీతోనే బీసీల సంక్షేమం

– మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, జెడ్పీ మాజీ ఛైర్మన్ సుబ్రమణ్యం



గాలివీడు, జనవరి 21(ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మాత్రమే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ మాజీ ఛైర్మన్, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టీడీపీ బీసీ జయహో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ బీసీలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి స్థానికసంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను కల్పించారని కొనియాడారు. అనంతరం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బీసీల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీలకు చేసింది శూన్యమని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది బీసీ నాయకులపైన దాడులు చేసి వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని చిత్రహింసలకు గురిచేశారన్నారు. ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా ఉండారని త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో కూడా టీడీపీకి అండగా ఉండి అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ బీసీ అధ్యక్షులు సురేంద్రయాదవ్, రాయచోటి టీడీపీ బీసీ అధ్యక్షులు వాసు, మాజీ సర్పంచులు ప్రభాకర్‌నాయుడు, భద్రప్పనాయుడు, మహమ్మద్‌రియాజ్, మాజీ వైస్ ఎంపీపీ రమనయ్య, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, వీరరాఘవులు, నాగేశ్వరరావు, రామాంజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడువైభవంగా శ్రీరామచంద్రుని కళ్యాణ మహోత్సవం

బద్వేలు రూరల్, జనవరి21(ప్రభాతవార్త ):

నేడు అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వినాయక చవితి ఉత్సవ కమిటి వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వినాయక ఉత్సవ కమిటి సభ్యులు మరియు బాలాజీ గ్రూప్ ఎండీ , ఆర్యవైశ్య వర్తక సంఘం అద్యక్షులు కేవి.సుబ్బారావుతో పాటు పలువురు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు.

# కేవి.పల్లె మండల నూతన ఎస్సైగా ఎస్‌కె. కరీముల్లా బాధ్యతలు స్వీకరణ

పీలేరు, జనవరి 21ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ అనుమతి తో కలికిరిలో ఎస్సైగా పనిచేస్తున్న కరీముల్లాను పీలేరు నియోజకవర్గంలోని కేవి.పల్లె మండల పోలీసు స్టేషన్‌కు నూతన ఎస్సైగా కరీముల్లా నియమితులైయ్యారు. ఆదివారం బాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్సై కరీముల్లా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలు తనకు సహకరించాలని తెలియజేశారు.

## త్రిరత్నాలు

జైనమతంలో ప్రస్తావించినట్లు బౌద్ధమతంలో కూడా త్రిరన్నాల గురించి ప్రస్తావించారు. బుద్ధుడు, ధర్మ, సంఘం అనేవి బౌద్ధ త్రిరత్నాలు. వీటినే బౌద్ధ సంప్రదాయంలో,

**1.బుద్ధం శరణం గచ్ఛామి**

**2. ధర్మం శరణం గచ్ఛామి**

**3. సంఘం శరణం గచ్ఛామి అని పేర్కొటారు.** ప్రతి బౌద్ధ మతస్తుడు వీటిని తప్పనిసరిగా ఆచరించాలి.

**మధ్యేమార్గం:**బౌద్ధమతం మోక్షసాధనకు చూపిన మార్గాన్ని మద్యేమార్గం అంటారు. జైనమతం మోక్షసాధనకు అహింసతో కూడిన సల్లేఖన వ్రతాన్నిసూచించగా,బుద్ధుడు అష్టాంగమార్గాన్ని తెలియజేశాడు. బౌద్ధమ తాన్నే ప్రతీయ- సము త్పాదన సిద్ధాంతంగా పేర్కొంటారు.

**సాహిత్యం:** బౌద్ధమత గ్రంథాలను త్రిపీటకాలు అంటారు. అవి వినయ పీటకం, అభిదమ్మ పీటకం,వీటిని ప్రాకృత భాషలో రంచించారు. హీనయానులు ప్రాకృతభాషను ఉపయోగించగా, మహాయానులు సంస్కృతానికి ప్రాధాన్యం ఇచ్చారు.ముఖ్యంగా ఆచార్య నాగార్జునుడు సంస్కృతంలో సుహృలేఖ, రత్నావళి రాజపరికథ, ఆరోగ్యమంజరి, రససిద్ధాంతం లాంటి గ్రంథాలను రచించాడు. వీటితో పాటు సింహళ గ్రంథాలైన మహావంశ, దీపవంశ విలువైన సాహిత్యంగా పేరొందాయి.

# ప్రధాన సరిహద్దు రేఖలు

**1.డ్యురాండ్ రేఖ:** ఇది భారత్, అఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1893లో సర్ మోర్టిమర్ డ్యురాండ్ ఏర్పాటు చేశారు. ఈరేఖను భారత్ గుర్తించినప్పటికీ అఫ్ఘనిస్తాన్ గుర్తించలేదు.

**2.హిండెన్‌బర్గ్ రేఖ (మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత):** ఇది జర్మనీ, పోలెండ్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1917లో మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మన్ సైన్యం ఈ రేఖ వరకు దూసుకువచ్చారు.


**3.ఓడర్-నీస్సీ రేఖ(రెండో ప్రపంచ యుద్ధం తర్వాత):** ఓడర్, నీస్సీ నదుల వెంబడి జర్మనీ, పోలెండ్ దేశాలను విడదీసే సరిహద్దు రేఖ. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 ఆగస్టులో జరిగిన పోలెండ్ కాన్ఫరెన్స్‌లో ఈరేఖను నిర్ణయించారు.

**4.సీజ్‌ఫ్రైడ్ రేఖ:** ఫ్రాన్స్‌తో తన సరిహద్దులను సూచిస్తూ జర్మనీ నిర్మించిన రక్షణ నిర్మాణం. దీనిని ఫోర్టిఫైడ్ లైన్ అని కూడా అంటారు.

**5.మేగినాట్ రేఖ:** రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ దాడుల నుంచి రక్షించుకోవడానికి ఫ్రాన్స్ తమదేశాల సరిహద్దుల వెంబడి నిర్మించుకున్న 320కిలోమీటర్ల పొడవైన సరిహద్దు రక్షణ నిర్మాణం.

**6.మెక్ మెహాన్ రేఖ:** భారత, చైనా సరిహద్దులను నిర్ణయిస్తూ సర్ హెన్రీ మెక్ మెహాన్ గీచిన సరిహద్దు రేఖ. ఈ రేఖను చైనా గుర్తించలేదు. 1962లో ఈరేఖను ఉల్లంఘించింది.

**7.రాడ్‌క్లిఫ్ రేఖ:** భారత్, పాకిస్తాన్‌ల సరిహద్దును నిర్ణయిస్తూ సర్ సిరిల్ రాడ్‌




క్లిఫ్ రూపొందించిన రేఖ.

**8.16వ పార్లల్ లైన్:** నమీబియా, అంగోలాల మధ్య సరిహద్దు రేఖ.

**9.17వ పార్లల్ లైన్:** ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దు రేఖ (ఈరెండు దేశాల ఐక్యతకు ముందు)

# సీతారామలక్ష్మణ విగ్రహ ప్రతిష్ట

– పాల్గొన్న ద్వారకనాథ్‌రెడ్డి



రామాపురం, జనవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని హసనాపురం పంచాయతీ వసంతవాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హనుమాన్ సమేత సీతారామలక్ష్మణ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం, సుదర్శన హోమం, విష్ణు హోమం, మంగళహారతి, ఆలయ అర్చకులు ధర్మకర్తలు పూర్ణకుంభంతో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలోని బాలశ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట రోజే ఇక్కడ శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట నిర్వహింపజేయడం సంతోషదాయకమన్నారు. శ్రీరాముని కరుణకటాక్షలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగసుబ్బారెడ్డి, ఆలయ ధర్మకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు వైసీపీలో చేరిక



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్తః

వాల్మీకిపురం పట్టణంలోని కొందరు ఆదివారం ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కంబాల విజయ్‌కుమార్ ఆచారి, శ్రీదేవి, మునిబాబు ఆచారి, బోనాల చైతన్య సాయిరామ్, రామచంద్ర, లిఖిత, భాగ్యమ్మలతో పాటు పలువురు విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన మండలిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :

కడప పట్టణంలో గల మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్యను ఆదివారం తెలుగుదేశం పార్టీ యువ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య వచ్చే ఎన్నిల్లో తెలుగుదేశం పార్టీని ఉమ్మడి కడప జిల్లాలో అఖండ మెజార్టీతో విజయం సాధించే దిశగా ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సి. రామచంద్రయ్య కుమారుడు, చిన్ననాటి మిత్రుడు విష్ణును కలవడం జరిగింది.

# జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం



దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:

ప్రస్తుత సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. దువ్వూరులోని 21, 22 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బాబూ ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా మేనిఫెస్టో వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో బీసీ, ఎస్సీ, మైనార్టీలు విసుగు చెందారని ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చి చేసిందేమీ లేదన్నారు. వైకాపా నాయకులు భూ కబ్జాలు చేస్తూ అరాచక పాలన చేస్తున్నారే తప్ప మైదుకూరును అభివృద్ధి చేయలేదన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే ఉచితంగా 3 సిలిండర్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు నిరుద్యోగ భృతి రూ.3వేలు, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి పందింటి మల్హోత్ర, రామసుబ్బారెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ హుసేన్ సాహెబ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

– మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, జెడ్పీ మాజీ ఛైర్మన్ సుబ్రమణ్యం

గాలివీడు, జనవరి 21(ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి జరుగుతున్నదని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ మాజీ ఛైర్మన్, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. గాలివీడు మండల కేంద్రంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలంభించే విధానాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఆఖరికి ఐఎఎస్ వంటి అత్యున్నత హోదా కలిగిన ఉద్యోగస్తులు కూడా ఉద్యోగాలను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. వైకాపా నాయకుల మాటలు విని బోగస్ ఓటర్ కార్డుల విషయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం వైకాపా నాయకుల అవినీతికి అక్రమాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు తమ ఉద్యోగ ధర్మాన్ని కాపాడుకోవాలని విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఉద్యోగాలు పోగొట్టుకుంటారని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం ఒకపక్క విద్యుత్ చార్జీలను పెంచుతూ మరోపక్క నిత్యావసరాల ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.20 వేలు, మహిళలకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు నెలకు రూ.1500, కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, నిరుద్యోగుకలు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ రమణయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ జడ్పీటీసీ నరసారెడ్డి, మాజీ సర ్పంచ్ మహమ్మద్‌రియాజ్, క్లస్టర్ ఇంచార్జీలు సత్యా రెడ్డి, వెంకటశివారెడ్డి, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కదిరి నాయుడు, అనిల్‌కరెడ్డి తది తరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



బ్రహ్మంగారిమఠం, జనవరి21(ప్రభాతవార్త):

మత్స్యకారుల అభివృద్దేద్యేయంగా ఆదాయవనరుగా తెలుగుగంగ ప్రాజెక్టు ఆదివారం 3లక్షలా 50వేల చేప పిల్లలను వదలుతున్నామని ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు చేపల వేటకు వెళ్లే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే రూ.5లక్ష ల బమా వర్తిస్తుందని సబ్సిడితో స్కూటర్లు, ఆటో గూడ్స్‌లు, వలలు, రకరకాల సామాగ్రిని అందజేస్తున్న ప్రభుత్వం వైసీపీనేనని గతంలో ఏ ప్రభుత్వాలు జరగని సంక్షేమం తమ ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ట్రైనీ కలెక్టర్ సాయిప్రత్యూష, మత్స్యశాఖ జిల్లా డిప్యూటి డైరెక్టర్ చాందీ, మత్స్యశాఖ అదికారి కిరణ్, జిల్లా మత్స ్యకార సంఘం అధ్యక్షులు సోమయ్య, ఎంపీపీ వీర నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామయ్య, బి.ఎస్.నారాయణరెడ్డి, ఆవుల దస్తగిరి రాజానాయుడు, వైసీపీ కార్యకర్తలు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంబేపల్లె ఎస్సైగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

సంబేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:



సంబేపల్లె సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పి.రామకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సంబేపల్లె పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై ఎస్ఎండీ షరీఫ్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. రామకృష్ణ మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం పీఎస్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై సంబేపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట, కోడిపందేలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధిసాధ్యం



దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:

రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా తెదేపా నాయకుడు సురేష్‌నాయుడులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో దువ్వూరుకు చెందిన వెంకట సుబ్బయ్య, శ్రీరాములు, జయకృష్ణ తదితరులు వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకంతో స్వచ్ఛందంగా పార్టీలో చేరారని వీరిని అన్ని విధాలా ఆదుకుని సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ముస్లిం మైనార్టీలు కొంత మంది తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, రాంబాబు, సంజీవ్‌రెడ్డి, తాహర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన దువ్వూరు నరసింహాచారి

రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :



రాష్ట్రంలో విశ్వబ్రహ్మణులకు రెండు అసెంబ్లీ సీట్లతో పాటు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాల తెలుగుదేశం పార్టీ జాయతీ కార్యదర్శి నారా లోకేష్‌ను రాష్ట్ర విశ్వబ్రహ్మణులు సంఘం ప్రధాన కార్యదర్శి కార్యదర్శి, పొలిటికల్ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వూరు నరసింహాచారి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ కరకట్టలోని నారా లోకేష్ నివాసంలో విశ్వబ్రహ్మణులు సంఘం నాయకులతో పాటు ఎపి వడ్డెర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇడగొట్టు నాగేశ్వరరావుతో కలిసి దువ్వూరు నరసింహాచారి కలిసి దుశ్శాలవతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రహ్మణులకు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రోత్సహించాలన్నారు. సామాజిక న్యాయం, కులాల ప్రాతిపది కన సీట్లు కేటాయించినప్పుడే అది సాధ్యపడుతుందన్నారు. ఎంతో మంది రాజకీయ రంగంలో రాణించి ప్రజలకు సేవలు చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించడం వల్ల పార్టీకి, రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయాలను వివరించారన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు వర్గాల వారికి సంతృప్తికరంగా, అసెంబ్లీ స్థానాలను కేటాయించడం జరుగుతుందన్నారు. మీరు కోరినట్లు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే విశ్వబ్రహ్మణులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కచ్చితంగా ఇవ్వనున్న ట్లు వారు స్పష్టం చేశారు. అదే విధంగా రెండు ఎమ్మెల్యే స్థానాలను ఎక్కడా కేటాయించాలనే నిర్ణయాన్ని కూడా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకొనేందుకు అందరూ కృషి చేయాలని వారు సూచించారన్నారు. వారి వెంట విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర మహిళా సెక్రెటరీ సుజాత, ఒంగోలు జిల్లా మహిళా అధ్యక్షురాలు సోనాక్షి, గట్టు శ్రీనివాసులుచారి, నందవీర, ప్రసాద్, బొల్లాపల్లి సిద్దు, ధనాల్‌కోట శోభన్‌బాబు పాల్గొన్నారు.

# తలారివారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



బద్వేలు రూరల్, జనవరి21(ప్రభాతవార్త ):

బద్వేలు పట్టణంలో ఆదివారం ఎన్‌ఎంఎస్ కళ్యాణ మండపంలో జరిగిన రత్నం ఇంగ్లీషు మీడయం పాఠశాల కరస్పాండెంట్ తలారీ రత్నం, సతీమణి వాణి స్వర్ణలత, కుమార్తె డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ ఓబులేస్ అరవింద్ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి, కుడా ఛైర్మన్ గురుమోహన్, మున్సిపల్ ఛైర్మన్ సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, కడప మేత్రాసనం ఎంటీఎస్ఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు, ఫాదర్ ఆరోగ్యరాజు, ఎంఈవో సునీల్‌కుమార్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, సీవి నాగేశ్వరరావు, డాక్టర్లు హరికిరిణ్, క్రాంతికుమార్, వెంకటసందీప్, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్‌టీఐ, జమ్మలమడుగు అసిస్టెంట్ డిపోమేనేజర్‌తో పాటు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు, డాక్టర్లు,నాయకులు పాల్గొని విందులో పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు, పండ్లు వితరణ

కొలిశెట్టి హరీష్‌కు ఘన నివాళులు

బద్వేలు రూరల్, జనవరి21(ప్రభాతవార్త ):

కొలిశెట్టి హరీష్ 6వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాథ వృద్దులకు అన్ని రకాల నిత్యావసర సరుకులు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని వారి తండ్రి ఆర్యవైశ్య వర్తకసంఘం సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, చిన్ని నాగేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసినటువంటి కొలిశెట్టి హరీష్ అకాల మరణం చాలా బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం వారి వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమానికి అన్ని రకాలుగా చేయూత నివ్వడం సంతోషకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఘనంగా నివాళులర్పించారు.

# ఆత్మీయ సమ్మేళనం అద్భుతం



రైల్వేకోడూరు రూరల్, జనవరి 21 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్‌ఎంఎం హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన 1983వ బ్యాచ్ ఏర్పాటు చేసిన సమ్మేళన కార్యక్రమం అత్యంత అద్భుతమని పాఠశాల కరస్పాండెంట్ కెఎం దేవసుందరం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నపళంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అత్యంతవైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1983లో తమ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కొన్ని సంవత్సరాలుగా వేచి ఉండి ఆదివారం ఘనంగా నిర్వహించడం వారి అభ్యున్నతికి నిదర్శనమని అన్నారు. ఈ స్థాయిలో ఉన్న విద్యార్థులు అత్యున్నతస్థాయిలో పనిచేసి తమ పాఠశాలను గుర్తు పెట్టుకుని మరలా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం అత్యంత గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, ఉంగరాల క్రిష్ణ, జయరాం, మునిక్రిష్ణ, నారాయణరావు, ఆంజనేయరాజు, విజయ్‌కన్నా, చంద్రశేఖర్, ఉదయ్‌శంకర్‌రెడ్డి, నాగేంద్ర, ఉంగరాల చంద్ర, ఉంగరాల వెంకటేశ్, గడికోట సుబ్బరాయుడు, కెవి రమణ, విజయ్‌కుమార్, సత్యనారాయణ, బ్రమరాంబ, ధరణి, శైలేష్ పాల్గొన్నారు. అనంతరం ఉన్నత పదవులను అలంకరిస్తున్న అధికారులకు ఘనసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.పుష్పరాజ్, మైఖేల్, శివశంకర్‌రాజు, దేవసుందరంతో పాటు పాఠశాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఘనసన్మానం నిర్వహించారు.

# వైఎస్సార్‌సీపీ క్రికెట్ టోర్నమెంటు విజేతలకు బహుమతులు



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్తః

గండబోయినపల్లె గ్రామ కస్పా క్రికెట్ గ్రౌండ్ నందు ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి చేతుల మీదుగా 10వ తేదీ ప్రారంభించారు. పలు జట్లు పోటీలు పడి ఆదివారం ఫైనల్ విజేతలుగా గండబోయినపల్లె మరియు సాయి 11ఎస్‌లు పోటీపడగా మొదటి బహుమతి 11 ఎస్‌కి రూ.25వేలు రెండవ బహుమతి గండబోయినపల్లెకి రూ.15వేలు బహుమతులను ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి చేతులు మీదుగా అందజేశారు.

# ఇద్దరు జూదరులు అరెస్టు

వీరబల్లి, జనవరి 21, ప్రభాత వార్త :

వీరబల్లి మండలం సోమవారం పంచాయతీ పుత్తవాండ్లపల్లె హరిజనవాడ సమీపంలో జూదం ఆడుతున్న ఇద్దరు నింధితులను పట్టుకొని వారి వద్ద నుంచి 2200 రూపాయలు స్వాధీనం చేసుకొని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంగంవాండ్లపల్లె పంచాయతీ గ్రంధివాండ్లపల్లె క్రాస్ వద్ద రామాపురం మండలం ఎర్రంగివాండ్లపల్లికి చెందిన రేపన భాస్కర్ అక్రమంగా 15 మద్యం బాటిల్స్ కలిగి ఉండడంతో అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఐదుమంది కోడిపందెగాళ్ళు అరెస్టు

రామసముద్రం, జనవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు సమీపంలోని టేకులపల్లె వద్ద కోడిపందెం ఆడుతున్న ఐదుమందిని ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. కోడిపందెలు ఆడుతున్నట్లు సమాచారం అండడంతో తమ సిబ్బందితో కలసి దాడిచేసి ఐదుగురును అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.5270 నగదు, రెండు పందెం కోళ్ళు, ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినమైన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ తెలిపారు.

# 150కుటుంబాలు టీడీపీలో చేరిక



బద్వేలు , జనవరి21(ప్రభాతవార్త ):

కలసపాడు మండలంలో వైసీపీ నుంచి 150 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. మండలంలోని రామాపురం గ్రామంలో బసిరెడ్డి వీరారెడ్డి, రసూల్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులానికి చెందిన 40కుటుంబాలు చేరగా అలాగే గంగాయపల్లె , రెడ్డిపల్లె గ్రామాలలో మట్టి చెన్నయ్య, చంద్రశేఖర్, శివారెడ్డి ఆధ్వర్యంలో 110 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పెద్ద ఎత్తున టీడీపీలో చేరడంతో కలసపాడు మండలంలోని తెలుగుదేశంలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఈ సందర్భంగా యువనేత రితేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది తప్ప ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని నాలుగున్నర సంవత్సరాలుగా విసిగిపోయిన ప్రజలు టీడీపీ వైపు వస్తున్నారని, నియోజకవర్గంలో అనేక కుటుంబాలు టీడీపీ లో చేరేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. టీడీపీకి మళ్లీ పూర్వవైభవం వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, రంతుగోపాల్, నాగేశ్వరరావు, నారాయణరెడ్డి , పట్టాబిరెడ్డి, కొండారెడ్డి శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# న్యాయమూర్తులకు, ఉద్యోగులకు బ్యాడ్మింటన్ పోటీలు

కడప లీగల్, జనవరి 21, ప్రభాతవార్త:

కపప నగరంలని పీవీఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్‌లో ఆదివారం న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు న్యాయశాఖ ఉద్యోగులకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జి.రామారావు, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ బాబాఫక్రుద్దీన్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ప్రదీప్‌కుమార్, కడప బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, ఉద్యోగ సంఘం నాయకులు భాస్కర్, నారపరెడ్డి, నాగరాజు, న్యాయశాఖ ఉద్యోగులు అయిన అహ్మద్, చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణ, పరమేశు, ఆచారి, గోపి, న్యాయవాదులు, పీవీఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్ల ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో న్యాయవాదులైన మంజునాథ్ మరియు మహీంద్రా నాయక్ గెలుపొందారు. రామారావు, నాగరాజు రన్నర్లుగా నిలిచారు. ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డిలు తృతీయ స్థానం సాధించారు. బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన వీరికి రిపబ్లిక్‌డే సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుంది.

# గంగమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

లక్కిరెడ్డిపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:



పుణ్యక్షేత్రమైన అనంతపురం గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేక పూలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు జంతు బలులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయంలో ఒక్క సారిగా భక్తుల రద్దీతో పెరగడంతో క్యూలు నిండి కిటకిటలాడాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఆలయ అధికారి రవీందర్ రాజు, ఛైర్మన్ సామాను నరసింహారెడ్డి ప్రత్యేక ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ఆదిమూలం చిన్నప్పరెడ్డిశేఖర్ రామచంద్ర, ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శనాన్ని తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వం తగదు



రాయచోటి, జనవరి 21, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న యుటిఎఫ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన మొండి బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వ మొండి వైఖరి సరైనది కాదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ ఆవేధన వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం రాయచోటిలోని నేతాజీ సర్కిల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల వ్యవహరిస్తున్న మొండి వైఖరిని ఖండిస్తూ మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయిలు, డిఎ, అరియర్లు, సరెండర్ లీవ్ బకాయిలు, ఏపీజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపులకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసినప్పటికీ వేలాది కోట్లు రూపాయలు ఇంకా చెల్లించకపోవడం బాధాకరమని ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని, అనేక దఫాలుగా వివిధ రూపాలలో తాలుకా, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిరసనలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం తగదని వారు విమర్శించారు. 11వ పిఆర్‌సికి సంబంధించిన బకాయిలే పెండింగ్ ఉన్నప్పటికి ఆర్భాటంగా 12వ పిఆర్‌సి కమిటి వేశారే తప్ప ఆ కమిటీ విధి విధానాలు రూపొందించకపోవడం, వారు తమ కార్యకలాపాలు కొనసాగించడానికి తగిన ఏర్పాట్లు చేయకపోవడం, ఉద్యోగ ఉపాధ్యాయులకు మోసం చేయడం తప్ప మరోటి కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటిని చెల్లించి 12వ పిఆర్‌సి కమిటీకి తగిన విధి విధానాలు రూపొందిస్తూ 30శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహధ్యక్షురాలు కె.హేమలత, జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శు లు అక్రమ్‌బాష, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ వి. సురేంద్రారెడ్డి, సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, సహాధ్య క్షుడు పఠాన్ రఫీ ఖాన్, చిన్నమండెం మండలం సహాధ్యక్షుడు కిఫాయతుల్లా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మైదుకూరు జనవరి 21,ప్రభాత వార్త :



కడప – మైదుకూరు రోడ్డు రవీంద్రారెడ్డి కాలేజి సమీపాన ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మణం చెందారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్ల హుషేన్ సాబ్ (53) అను వ్యక్తి వృత్తి రిత్యా మేస్రీ,రోజుటి లాగానే పని ముగించుకోని ఖాజీపేట నుండి స్వగ్రామం చింతకుంటకు టివిఎస్‌యల్‌లో చింతకుంటకు వెళ్ళుతున్న సందర్బంలో కాలేజీ సమీపంనకు రాగానే వెనక నుండి వస్తున్న కారు డికోనడంతో పీర్ల హుషేన్ సాబు అక్కడికక్కడే మృతి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ మద్దులేటి తెలిపారు.